క్లుప్తంగా

నియామకం



మొగుళ్లపల్లి: భూపాలపల్లి జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన మురహరి నిరంజన్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కురిమిళ్ల శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ.. జిల్లా కమిటీ ఆదేశాల మేరకు కుల సంఘాన్ని సామాజికంగా రాజకీయంగా వృత్తిపరంగా బలోపేతం చేస్తానని తెలిపారు.

డీజీపీని కలిసిన హెడ్‌కానిస్టేబుల్



చిట్యాల: మండలంలోని జూకల్లు గ్రామానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ తోట బాబన్న నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శివధర్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీజీపీ కార్యాలయంలో కలిసి వరంగల్ శ్రీ భద్రకాళి... మైసమ్మ అమ్మవారి ఫొటోను అందజేసినట్లు తెలిపారు.

ట్రోఫీ అందజేత



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న కాళేశ్వరం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. మంగళవారం విజేతలకు కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు ట్రోఫీ అందజేశాడు. వారం రోజులుగా కాళేశ్వరం గ్రామానికి చెందిన క్రీడాకారులను ఐదు టీంలు విభజించి టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఫైనల్ మ్యాచ్‌లో ఐపీఎల్ 11వ జట్టు ఈ టోర్నమెంట్ విజేతగా నిలిచింది.

ఆర్థిక సాయం



రేగొండ: మండల కేంద్రానికి చెందిన పల్లె వెంకటేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో రేగొండ గౌడ సంఘం నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తడుక మల్లేష్, నాయకులు శంకర్, సుదర్శన్, శంకర్, తిరుపతి, కుమారస్వామి, సురేష్, తిరుపతి, రమేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్‌కు..



చిట్యాల: మండలంలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన నీలం శంకర్ భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా గతంలో పనిచేశాడు. కాగా కొన్ని రోజుల క్రితం పెరాలసిస్ వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ లెక్చరర్ శంకర్‌ను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు నరేందర్, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కెనాల్‌లో ముళ్లపొదలు



పొదలతో ఉన్న ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ



మాటు కాల్వ లేక మూతపడ్డ కల్వర్టు

- సంవత్సరాలుగా మరమ్మతుకు నోచుకోని కాల్వ
- చివరి ఆయకట్టు వరకు అందని సాగు నీరు
- ఇబ్బందులు పడుతున్న రైతులు

టేకుమట్ల: ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ మండలంలోని ఆరెపల్లి నుంచి చివరి ఆయకట్టు అయిన కుందనపల్లి వరకు ఉంది. గత నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన కాల్వకు 1999లో సిమెంట్‌తో పునర్నిర్మించారు. అప్పటి నుంచి మండలంలోని ఆరెపల్లి, దుబ్యాల, కుందనపల్లి, గుమ్మడవెల్లి, బండపల్లి, వెల్లంపల్లి రైతులకు సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వానాకాలం, యాసంగి సీజన్‌లో పంటలను పండించుకుంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా కాల్వను పట్టించుకునే నాథుడే లేక ముళ్లపొదలతో నిండుకుని కాల్వ లేనట్లుగా దర్శనమిస్తూ, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

బూజునూరు నుంచి కుందనపల్లి వరకు..

ఎస్సారెస్పీ డీబీఎం 38 కాల్వ ప్రధాన కాలువ నుంచి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని బూజునూరు మీదుగా ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ ప్రారంభమై మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి, కోమటిపల్లి, ఇప్పలపల్లి నుంచి టేకుమట్ల మండలంలోని ఆరెపల్లికి చేరుకుని అక్కడి నుంచి చివరి ఆయకట్ట అయిన మండలంలోని కుందనపల్లికి చేరుకుంటుంది. ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ ఆధారిత భూములు, చెరువులు సైతం ఉండడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలువ మరమ్మతుకు నిధులు కేటాయిస్తే రైతుల పంటలకు సాగు నీటి సమస్యకు పూర్తి స్థాయి పరిష్కార మార్గం సుగమం అవుతుందని రైతులు తెలుపుతున్నారు.

సుమారు 200 ఎకరాల సాగు..

మండలంలోని పలు గ్రామాల రైతుల వ్యవసాయ భూములు సుమారు 200 ఎకరాల భూమి సాగులో ఉండగా కాల్వ మరమ్మతుకు ఇరిగేషన్ అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం నాలుగు కిలోమీటర్ల మేర కాల్వ పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో నిండిపోయింది. దీంతో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందక పలు గ్రామాల రైతులు యాసంగిలో భూములను సాగు చేయకుండా వదిలేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



ఆరెపల్లి శివారులో నాకు ఆరు ఎకరాల భూమి ఉంది. కాల్వ కింద రెండెకరాల భూమి సాగు అవుతోంది. కొన్ని సంవత్సరాలుగా కాల్వలో పిచ్చి చెట్లు, ముళ్ల పొదలు పెరిగిపోవడంతో నీళ్లు సరిగా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పూర్తి స్థాయిలో నీళ్లు రాక పంటలకు సరిగా నీళ్లు అందడం లేదు. ఇప్పటికైనా అధికారులు మరమ్మతులు చేపట్టి కాల్వలో చెట్లను తొలగించాలి.

- గువ్వాడి లక్ష్మణ్, రైతు, ఆరెపల్లి

మాటు కాల్వలు కబ్జా



ఎస్సారెస్పీ డీబీఎం 16 కాల్వ ఆధారిత భూములకు మాటు కాల్వల ద్వారా సాగు నీరందేది. కానీ రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్ల మాటు కాల్వలు మాయమయ్యాయి. కాల్వల భూములను సైతం రైతులు కబ్జా చేసి కాల్వలు లేకుండా చేశారు. దీంతో చాలా చోట్ల కాల్వ నుంచి నీరు చేరక కాల్వ నీరు వృథాగా పోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాటు కాలువలను పునరుద్ధరించి సాగు నీరు అందించాలి.

- బట్టల మొగిలి, రైతు, గుమ్మడవెల్లి

రహదారికి ఇరువైపులా తుమ్మచెట్లు

భూపాలపల్లి అర్బన్: అధికారుల పట్టింపు లేని తనంతో ప్రధాన రహదారులపై నిర్లక్ష్యం అల్లుకున్నట్లు కనిపిస్తోంది. భూపాలపల్లి మండలం గొర్లవీడు నుంచి వేశాలపల్లి మీదగా భూపాలపల్లికి వచ్చే రహదారికి ఇరువైపులా తుమ్మచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. అయినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు వాటిని తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.



రోడ్డును కమ్మేసిన తుమ్మచెట్లు

బాధిత కుటుంబాలకు పరామర్శ

రేగొండ: మండలంలోని గూడెపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రసజ్జ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రవీందర్ రావు, ప్రసంగి, గ్రామస్తులు ఉన్నారు.

పుట్ట మధు పరామర్శ

కాళేశ్వరం: పలిమెల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజీ తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో మహదేవపూర్‌లోని ఆయన ఇంట్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని షాహీన్, షాహిబ్‌ల తల్లి ఇటీవల మృతి చెందగా వారిని పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, గీతా, వెంకట్‌స్వామి, మధు తదితరులు ఉన్నారు.



రేగొండ: పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలి

- డీఎల్‌పీఓ మల్లికార్జున్‌రెడ్డి

కాటారం: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టి ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్‌రెడ్డి ఆదేశించారు. మండలంలోని గంగారం గ్రామ పంచాయతీని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి నిధుల ఖర్చు, అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పారిశుద్ధ్య పనులు, పల్లె ప్రగతి పనులను పర్యవేక్షించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్‌కు సూచించారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ మల్లికార్జున్‌రెడ్డి

పోరాటయోధుడు కొమురం భీం



మహాముత్తారంలో కొమురంభీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధు, నాయకులు



మల్హర్: కొమురం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం(మహాముత్తారం): పోరాట యోధుడు కొమురం భీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. కొమురంభీం వర్ధంతి సందర్భంగా మంగళవారం మహాముత్తారం మండల కేంద్రంలోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొమురం భీం ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడి, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన కొమురంభీం జల్–జంగిల్–జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచిపోయారన్నారు. నాయకులు జక్కు రాకేశ్, మందల రాజిరెడ్డి, జోడు శ్రీనివాస్, రామిళ్ల కిరణ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమురం భీం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొయ్యూరు సెంటర్ వద్ద ఆదివాసీ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కొమురం భీం వర్ధంతి నిర్వహించారు. కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొమరం భీం అని కొనియాడారు. జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడన్నారు. తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉరవెద్ది భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటుతో గుణపాఠం చెప్పాలి



రేగొండ: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మొగుళ్లపల్లి: బాకీ కార్డులను పంచుతున్న గండ్ర జ్యోతి



చిట్యాలలో..

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ: ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో నిర్వహించనున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజలను కలిసి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోలేపాక భిక్షపతి, మహేందర్, కరుణాకర్ రెడ్డి, నరేష్, అనూష్ రెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి...

మొగుళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలపై బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన కాంగ్రెస్ బాకీ కార్డులను మంగళవారం మండలంలోని మొగుళ్లపల్లి, పర్లపల్లి, పిడిసిల్ల గ్రామాల్లో ఇంటింటికీ పంచారు. మాజీ జెడ్పీటీసీ జోరుక సదయ్య, దానవేని రాములు, ముడుపు రవి, అన్నారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

చిట్యాల: మండలంలోని గోపాలపూర్, తిర్మలాపూర్, ఒడితల గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను అందజేసి ప్రచారం నిర్వహించారు. రానున్న స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, యూత్ అధ్యక్షుడు తొటం నవీన్, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్‌రావు, నాయకులు కృష్ణ, రఘు, నర్సయ్య, కుమార్, రాజు, భాస్కర్, సంజీవ్, భద్రయ్య, వీరాచారి, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీతోనే అధికారంలోకి బీజేపీ

శాయంపేట : ఓట్లు చోరీ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం అయ్యారని, బీజేపీ అధికారంలోకి వచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓటు చోరీ పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓటు చోరీతోనే బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిందని, అలాంటి మోసాలకు పాల్పడే తెలంగాణలో ఎనిమిది ఎంపీ సీట్లును గెలిచిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో కనీసం 100 సంతకాలు సేకరించి దేశంలో ఓటు హక్కును, ప్రజాస్వామ్య విలువను కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.

వృద్ధురాలి అదృశ్యం



రేగొండ: వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గుర్రం భద్రమ్మ సోమవారం ఉదయం నుంచి కనబడుట లేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వారిని, బంధువులను విచారించిన ఫలితం లేకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భద్రమ్మకు మతిస్థిమితం సరిగా లేదని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

ముగ్గురికి గాయాలు

ములుగు రూరల్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని అబ్బాపూర్ క్రాస్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ వైపు నుంచి స్కూటీపై ప్రణీత ఆమె తల్లి శైలజ ములుగు వైపు వస్తున్నారు. రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన రవి అబ్బాపూర్ నుంచి ములుగు వైపు జాతీయ రహదారిపైకి రాగానే ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి.

వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత

కాళేశ్వరం: వన్యప్రాణుల రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని గ్రీన్‌వారియర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ కాళేశ్వరంలో హెచ్ఎం బాసిరి అన్నపూర్ణ అధ్యక్షతన పిల్లలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా గ్రీన్ వారియర్ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. వన్యప్రాణుల సంరక్షణ వాటి ఆవశ్యకతను వివరిస్తూ పర్యావరణ వ్యవస్థలో అత్యంత కీలక భాగాలైన గాలి శుద్ధీకరణ, నేలకోత నివారణ, వాతావరణ నియంత్రణలో వన్యప్రాణులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. వన్యప్రాణుల చర్మం, దంతాలు అవయవాల కోసం వన్యప్రాణులను హతమార్చటం చట్టరీత్యా నేరమని తెలిపారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ.. వన్యప్రాణులపై ప్రేమతో మెదలడం అలవాటు చేసుకోవాలన్నారు. అంతకుముందు మహదేవపూర్ మండల కేంద్రంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, జ్యోతి, శ్రీధర్, రాజకుమార్, సమ్మయ్య, షహనాజ్ బేగం పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్, ఉపాధ్యాయులు

అల్లర్లు సృష్టిస్తే చర్యలు

శాయంపేట : స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రంజిత్‌రావు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రౌడీ షీటర్లకు పలు సూచనలు చేసినట్లు చెప్పారు. రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంలో గొడవలు చేసే ప్రయత్నం చేస్తే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉనికి కోసమే బీఆర్ఎస్ ఆరాటం



చిట్యాల: ధోకా కార్డును పంచుతున్న నాయకులు



టేకుమట్లలో..



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న నాయకులు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి

చిట్యాల: బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోసం ఎంతో ఆరాట పడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కా ధోకా కార్డు అనే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రతి ఇంటింటికీ తిరిగి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, మండల నాయకులు గడ్డం కొమురయ్య, కామిడి రత్నాకర్‌రెడ్డి, చిలుకల రాయకొమురు, దొడ్డి కిష్టయ్య, మూల శంకర్ గౌడ్, రవీందర్‌రెడ్డి, ఏకు రవీందర్, బుర్ర లక్ష్మన్ గౌడ్, గుర్రపు తిరుపతి గౌడ్, గుర్రం నర్సయ్య, ఆకుల అదిరెడ్డి, కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బాకీ ఉందని చెప్పడం సిగ్గుచేటు..

మొగుళ్లపల్లి: తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలుగా పాలించి రూ.లక్షల కోట్ల దోపిడి చేసి మళ్లీ ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ బాకీ ఉందని మాయామాటలు చెప్పడం సిగ్గు చేటని చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గ్రామాల్లో తిరుగుతూ విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆకుతోట కుమారస్వామి, బండి సుదర్శన్, తక్కళపెల్లి రాజు, యార రవి, క్యాతరాజు రమేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

టేకుమట్ల: మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని రామకిష్టాపూర్(టీ)లో బీఆర్ఎస్ ధోకా కార్డులను పంపిణీ చేశారు. నాయకులు పెరుమాండ్ల క్రాంతి, కౌడగాని నవీన్, సంగి రవి, దొంతుల శ్రీనివాస్, బండ శ్రీకాంత్‌పాణి, వంగ నరేష్, వైనాల రవీందర్, కిరణ్, మాదం కొమురయ్య, వంగ కుమారస్వా, వంగ కుమారస్వామి, మహేష్, తోట గట్టయ్య పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్

రేగొండ: బీఆర్ఎస్ నాయకులు బాకీ కార్డులతో ప్రజలను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య విమర్శించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, కానీ బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ వెంటకేశ్వరరావు, నాయకులు పున్నం రవి, భిక్షపతి, వీరబ్రహ్మం, సంతోష్, రవి, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ



కాటారం: కాటారం మండలం ధన్వాడలో నిర్వహిస్తున్న డీపీఎల్ 10 క్రికెట్ టోర్నీలో భాగంగా ధన్వాడ టీంకు కాంగ్రెస్ నాయకుడు భూపెల్లి రాజు మంగళవారం టీషర్టులు పంపిణీ చేశారు. పది సంవత్సరాలుగా భూపెల్లి రాజు టీం సభ్యులకు టీషర్టులు, క్రీడా సామగ్రి అందజేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.